




# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

మంగళవారం,
డిసెంబరు 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ప్రపంచంలోనే ఆదర్శంగా తెలంగాణ

## 2034 నాటికి ట్రిలియన్ డాలర్లు,2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు

పరిశ్రమలు, సేవ, వ్యవసాయ తదితర రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం...

2023లో ఊరు గెలిచాం.. ఇప్పుడు రచ్చ గెలవాలన్న ముఖ్యమంత్రి

ప్రభుత్వంతో కలిసి పనిచేసే వారినిసర్పంచ్‌లుగా గెలిపించుకోవాలని విజ్ఞప్తి

పలు అభివృద్ధి పనులకు, కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతలకు శ్రీకారం

మహబూబ్‌నగర్: తెలంగాణ ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ సాధించే లక్ష్యంతో ముందుకుసాగుతున్నామని తెలిపారు. ఈ క్రమంలోనే ఈ నెల 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలు,సేవ, వ్యవసాయ తదితర రంగాల్లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ప్రపంచంలోని పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నామ ని చెప్పారు. కాంగ్రెస్ రెండేళ్ల పాలనకు సంబంధించి ప్రజా పాలన -విజయోత్సవాల్లో భాగంగా తొలిరోజు సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'ఒకవైపు కేసీఆర్ చేసిన రూ.8 లక్షల కోట్ల అప్పు చెల్లిస్తూనే, సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. సంక్షేమంతో పాటు అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో)





# వాయిదాల పర్వం

ఇరుసభల్లో ఎస్ఐఆర్‌పై చర్చకు పట్టుబట్టిన విపక్షాలు

ఇప్పటికిప్పుడు కుదరదన్న అధికారపక్షం

నినాదాలతో వేడెక్కిన శీతాకాల సమావేశాలు

న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాల ఆందోళనతో లోక్‌సభ అట్టుడికింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. అందుకే లోక్‌సభ స్పీకర్ నిరాకరించడంతో విపక్షసభ్యులు ఆందోళనకు దిగారు. దీంతో పలు మార్లు లోక్‌సభ వాయిదాపడింది. అంతకుముందు సోమవారం ఉదయం 11 గంటలకు జాతీయగీతం జనగణమనతో లోక్‌సభలో సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఇటీవల మృతిచెందిన మాజీ సభ్యులకు ప్రస్తుత లోక్‌సభ సభ్యులు నివాళిగా సంతాపం తెలిపారు. అనంతరం స్పీకర్ ఓంబిర్లా ప్రశ్నోత్తరాలు చేపట్టారు. వెనువెంటనే కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీసహా పలు విపక్ష పార్టీల ఎంపీలు తమతమ స్థానాల్లోంచి లేచారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర(ఎస్ఐఆర్) సర్వే అంశంపై లోక్‌సభలో చర్చించాలని పట్టుబట్టారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో సభాకార్యకలాపాలను అడ్డుకున్నారు. దీంతో స్పీకర్ ఓంబిర్లా వెంటనే

2లో



# హైదరాబాద్‌లో అజయ్‌దేవ్‌గణ్ ఫిల్మ్‌సిటీ

'వంతారా కన్జర్వేటరీ'పై రిలయన్స్ ఆసక్తి

3 వేల కోట్లతో 'ఫుడ్‌లింక్'3 అత్యాధునిక హోటళ్లు

గ్లోబల్ సమ్మిట్ సందర్భంగా ఒప్పందాలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వినోదం, పర్యాటక రంగాల్లో భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు దేశ, విదేశాల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ సదస్సులోనే పలు కీలక ఒప్పందాలు కూడా కుదరనున్నాయి. బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ఫిల్మ్ సిటీ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఓయూ కుదుర్చుకుని సంతకాలు చేయనున్నారు. ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్ కూడా తెలంగాణలో

(మిగతా 2వ పేజీలో)






# జీహెచ్ఎంసీలోకి 27 శివారు పట్టణాల విలీనానికి గవర్నర్ గ్రీన్ సిగ్నల్

27 శివారు పట్టణాల విలీనం ఆర్డినెన్స్‌పై గవర్నర్ ఆమోదం

20 మునిసిపాలిటీలు ం 7 కార్పొరేషన్లు జీహెచ్ఎంసీ పరిధిలోకి

సాంకేతిక అంశాల పరిశీలనతో గెజిట్ జారీకి స్వల్ప ఆలస్యం

10 నెలల క్రితం జరిగిన పాలక మండళ్ల తీర్మానాలు పునర్‌సమీక్ష

విలీనానికి జీహెచ్ఎంసీ పాలకమండలి ఇప్పటికే ఆమోదం

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన కీలక ఆర్డినెన్స్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో ఓఆర్ఆర్ పరిధిలోని 20 మునిసిపాలిటీలు మరియు 7 మునిసిపల్ కార్పొరేషన్లు అధికారికంగా జీహెచ్ఎంసీ పరిధిలో కలవడానికి

(మిగతా 2వ పేజీలో)

## "ఖాజాగూడ చెరువు భూమిలో 8 టవర్లపై హైకోర్టు నోటీసులు"

ఎఫ్‌టీఎల్ పరిధిలో

అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్

ప్రభుత్వం-బిల్డర్లకు నోటీసులు,

4 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలి

కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ

27 ఎకరాల ప్రభుత్వ భూమిపై

8 భారీ టవర్లు నిర్మాణం ఆరోపణ

## పాలసీపై శ్రీధర్‌బాబు కౌంటర్

హిల్ట్‌పై అవాస్తవాలు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు

ఫ్రీహోల్డ్‌పై బీజేపీ మౌనం ఎందుకు.?

ప్రభుత్వ భూములపై తప్పుడు ఆరోపణలు

ఓఆర్ఆర్ అవతల అభివృద్ధి లక్ష్యం : శ్రీధర్ బాబు





## కర్ణాటక రాజకీయం.. సిద్దు, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

## వందేమాతరం పై పార్లమెంట్‌లో చర్చ 10గంటలు కేటాయింపు

జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా

వందేమాతరం పై పార్లమెంట్‌లో చర్చ

ఈ ప్రత్యేక చర్చలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొంటారు



# తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా విద్యావంతురాలు ర్యాకల సంతోష - శ్రీనివాస్ నామినేషన్



## నామినేషన్‌కు కదలి వచ్చిన తాజ్ పూర్ గ్రామ ప్రజలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి విద్యావంతురాలు, మాజీ గ్రామ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష – శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేశారు, ఈ నామినేషన్ కార్యక్రమానికి కదలి వచ్చిన తాజ్ పూర్ గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు, బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నామినేషన్ వేయడం జరిగింది, తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి ర్యాకల సంతోష– శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ సర్పంచిగా మీ ముందుకు వస్తున్నాను ప్రజలు నన్ను ఆశీర్వదించండి, నాకు ఒక్క సారి అవకాశం ఇవ్వండి, నేను మీ నాయకుడిని కాదు మీ సేవకురాలిని. గ్రామాభివృద్ధికి కృషి చేస్తా.! మావారు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ నుంచి మన గ్రామానికి, గ్రామ ప్రజలకు, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ చేసిన ప్రతి సేవలో నేను భాగస్వామిని, సేవలను, గ్రామ అభివృద్ధిని చేసే అవకాశం నాకు కల్పించాలని గ్రామ ప్రజలను కోరుతున్నా

డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజు నా మీద ఉన్న అభిమానంతో తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న గ్రామ ప్రజలకు, మహిళలకు, యువకులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే ఎన్నికల చివరిదాకా నాకు అండగా ఉండి సర్పంచిగా విజయం సాధించేలా కృషి చేయాలని గ్రామ ప్రజలకు మరొకసారి ధన్యవాదాలు తెలిపారు

# చిన్నారుల కోలాహలం మధ్య ఘనంగా భువన్ వాసుదేవ్11 వ జన్మదిన వేడుకలు

### ఉన్నత విద్యలు అభ్యసించి ఉన్నతులుగా ఎదగాలి : గొల్లూరి గణేష్ సాగర్





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ లక్ష్మీ భవాని కాలనీ లో భారతీయం చైర్మన్, వివేకానంద మెడికల్ సెంటర్ నిర్వాకులు డాక్టర్ రమేష్ సాగర్ ద్వితీయ కుమారుడు భువన్ వాసుదేవ్ 11వ జన్మదిన వేడుకలను చిన్నారుల కోలాహలం మధ్య, కుటుంబ సభ్యులు పాల్గొని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు, భువన్ వాసుదేవ్ పెద్దనాన్న గణేష్ సాగర్ మాట్లాడుతూ భువన్ వాసుదేవ్ కు చిన్నతనం నుండే పెద్దలపట్ల గౌరవం, తోటి విద్యార్థుల పట్ల స్నేహభావం పెంపొందించుకోవడం, విద్యలో, క్రీడల్లో చురుకైన పాత్ర పోషిస్తాడని ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతుడిగా ఎదగాలని ఆశీర్వదించారు ఈ జన్మ దిన వేడుకల్లో బంధుమిత్రుల చిన్నారులు, హైందవి, లక్ష్మి సనీక్ష, లక్ష్మీ అయుక్త, లక్ష్మీ పవిత్ర, హన్సిక, హారిక, కల్లెట్ల అనిల్ సాగర్, గొల్లూరి శివానంద్ సాగర్, యువన్ వాసుదేవ్, మనీష్ సాగర్, వివేకానంద మెడికల్ సెంటర్ తదితరులు పాల్గొన్నారు

# కర్ణాటక రాజకీయం.. సిద్దు, డీకే బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్

బెంగళూరు: కర్ణాటక రాజకీయం ఆసక్తికరంగా మారింది. కర్ణాటక కాంగ్రెస్‌లో అధికార పంపిణీపై ట్విస్టుల మీద ట్విస్టులు కొనసాగుతున్న వేళ మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను ం మంగళవారం బ్రేక్ ఫాస్టుకు ఆహ్వానించినట్లు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ వెల్లడించారు. దీంతో, వారిద్దరూ కలవడంపై కొత్త చర్చ మొదలైంది. ఈ విషయాన్ని డీకే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. ఈ సందర్భంగా డీకే శివకుమార్..'కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కోసం, మరింత సమన్వయంతో కలిసి పనిచేయడం గురించి మాట్లాడటానికి, ముఖ్యమంత్రిని రేపు బ్రేక్‌ఫాస్ట్‌కి ఆహ్వానించాను' అని రాసుకొచ్చారు. అయితే, గత శనివారమే వీరిద్దరూ సిద్ధరామయ్య ఇంట్లో సమావేశం అయిన విషయం తెలిసిందే. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని ప్రకటించారు. అధిష్ఠానం ఏం చెబితే తామిద్దరం అదే పాటిస్తామని తెలిపారు. ఇక, అంతకుముందు.. అధిష్ఠానం సూచనల మేరకు సిద్ధరామయ్య మూడు రోజుల క్రితం ఉప ముఖ్యమంత్రిని బ్రేక్‌ఫాస్ట్ చర్చకు ఆహ్వానించారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. సిద్ధరామయ్య స్థానంలో డీకే శివకుమార్‌కు అవకాశం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి వర్గం కోరుతున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. కర్ణాటక కాంగ్రెస్, ప్రభుత్వంలో రెండు వర్గాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో డీకే శివకుమార్ తాజా స్పందించారు. సిద్ధరామయ్య, తాను సోదరుల్లా కలిసి ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో



సిద్ధరామయ్య గ్రూప్ లేదా డీకే శివకుమార్ గ్రూప్ అంటూ ఏమీ లేవని స్పష్టం చేశారు. మీడియా మాత్రం కర్ణాటక కాంగ్రెస్ పార్టీలో గ్రూప్‌లు ఉన్నట్లు ప్రచారం చేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ఒత్తిడి వల్లే తాము ఇటీవల బ్రేక్‌ఫాస్ట్ చర్చలు జరిపామని తెలిపారు.

# ఖాజాగూడ చెరువు భూమిలో 8 టవర్లపై హైకోర్టు నోటీసులు

**ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైకోర్టు సీరియస్**

**ప్రభుత్వం-బిల్డర్లకు నోటీసులు, 4 వారాల్లో కౌంటర్లు దాఖలు చేయాలి**

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల పిటిషన్‌పై విచారణ**

**27 ఎకరాల ప్రభుత్వ భూమిపై 8 భారీ టవర్లు నిర్మాణం ఆరోపణ**

**రెవెన్యూ అధికారులపై కుట్ర ఆరోపణలు**

**హైడ్రాకు ఫిర్యాదులు చేసినా చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు గోడు**

**భూమి విలువ సుమారు 8 వేల కోట్లు అని వాదన**

**బిల్డర్ల వాదన: ప్రభుత్వం అనుమతితోనే భూబదిలీ, నిర్మాణాలు**

హైదరాబాద్, డిసెంబర్ 1 : ఖాజాగూడ చెరువు ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టీఎల్) పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి భారీ టవర్లు నిర్మిస్తున్నారన్న ఆరోపణలపై హైకోర్టు సోమవారం రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత బిల్డర్లకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ ఏడాది మే నెలలో నాలుగు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ౦ అనిరుధ్‌రెడ్డి (జడ్చర్ల), యెన్నం శ్రీనివాస్‌రెడ్డి (మహబూబ్‌నగర్), మురళీనాయక్ భూక్యా (మహబూబాబాద్), కూచుకుల్ల రాజేశ్‌రెడ్డి (నాగర్‌కర్నూల్) ౦ ప్రభుత్వ భూమిని



కాపాడాలని కోరుతూ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ధర్మాసనం ఈ ఆదేశాలు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామ పరిధిలోని పాత సర్వే నెంబర్లు 119, 122, కొత్త సర్వే నెంబర్ 27లో ఉన్న 27.18 ఎకరాల ప్రభుత్వ భూమిపై బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, డీఏజీపీఏ పొందిన సోహిని బిల్డర్స్‌తో కలిసి 47 అంతస్తుల చొప్పున ఎనిమిది భారీ టవర్లు నిర్మిస్తున్నారని పిటిషనర్లు ఆరోపించారు. ఈ భూమిని రెవెన్యూ అధికారులు బిల్డర్లకు బదిలీ చేయడం చట్టవిరుద్ధమని, ప్రయివేటు వ్యక్తులతో కుమ్మక్కై కబ్జాకు సహకరించినట్లు వారు అభియోగపెట్టారు. సర్వే నెంబర్లు, స్థల వివరాలతో రెండుసార్లు హైడ్రాకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని పిటిషనర్లు హైకోర్టులో తెలిపారు. భూమి విలువ దాదాపు ?8 వేల కోట్లు ఉండటంతో నిర్మాణాలను వెంటనే ఆపించాలని కోరారు. ఇక బెవర్లీ హిల్స్ ఓనర్స్ వెల్ఫేర్ సొసైటీ తరపున న్యాయవాది వాదిస్తూ, భూబదిలీ ప్రభుత్వ అనుమతితోనే జరిగిందని, జీహెచ్‌ఎంసీ సహా అన్ని అవసరమైన అనుమతులు పొందిన తరువాతే టవర్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. నిర్మాణాలు ఇప్పటికే పూర్తికావచ్చని కూడా తెలిపారు. వాదనలు విని, ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌తో కూడిన ధర్మాసనం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.





## ఘనంగా బద్దం ధనుంజయ్ గౌడ్ జన్మదిన వేడుకలు - శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

### అమ్మ నాన్న అనాధ ఆశ్రమంలో అన్న ప్రసాద వితరణ.. అనాధ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఎల్ బి నగర్ (నాగోల్) వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగోల్ గ్రామ అధ్యక్షులు, తెలుగు సాహిత్య కళా పీఠం విశిష్ట సేవా భూషణ్ బద్దం ధనుంజయ్ గౌడ్ జన్మదిన వేడుకల ను, ఘనంగా నిర్వహించారు, యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కలిసి స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించి, పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు, చౌటుప్పల్ అమ్మానాన్న అనాధ ఆశ్రయములో అన్న ప్రసాద వితరణ, అనాధ వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ నిర్వహించారు,



## పేద ధనిక తారతమ్యం లేకుండా సమయస్ఫూర్తితో సాగేదే స్నేహం

తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఆనంద్ నగర్ లోని బద్దం ధనుంజయ గౌడ్ కాంప్లెక్స్ లోని తన కార్యాలయంలో శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు శికిలమెట్ల శ్రీహరి, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మిత్రులకు కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ స్నేహితుల ఆనందాలను పంచుకునే ఒక అపురూపమైన సంబంధం బద్దం ధనుంజయ గౌడ్ స్నేహం అన్నారు, స్నేహంలోని ముఖ్యమైన లక్షణాలు నమ్మకం మరియు నిజాయితీ, నిజమైన స్నేహం పరస్పర గౌరవం మీద ఆధారపడి ఉంటుంది ఆ ఆప్యాయత ధనమన్న దగ్గర పుష్కలంగా ఉందని అన్నారు,

### జీహెచ్‌ఎంసీలోకి 27 శివారు పట్టణాల విలీనానికి

# గవర్నర్ గ్రీన్ సిగ్నల్

మార్గం సుగమమైంది. సోమవారం గెజిట్ విడుదల కావాల్సి ఉన్నప్పటికీ, గవర్నర్ కొన్ని సాంకేతిక అంశాలను లేవనెత్తడంతో ప్రక్రియలో స్వల్ప ఆలస్యం జరిగినట్లు తెలుస్తోంది. అయితే గతంలోఅంటే 10 నెలల క్రితం పాలక మండళ్లు చేసిన విలీన తీర్మానాలను పరిగణనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ముందుకు సాగింది. నవంబర్ 25న జరిగిన మంత్రివర్గ సమావేశంలో జీహెచ్‌ఎంసీ విస్తరణకు అధికారికంగా ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. విలీన ప్రక్రియలో భాగంగా జీహెచ్‌ఎంసీ చట్టం మరియు పురపాలక చట్టంలో అవసరమైన సవరణలకు సంబంధించి రెండు ఆర్డినెన్స్‌లు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో 20 మునిసిపాలిటీలు, 7 కార్పొరేషన్లను గ్రేటర్‌లో కలిపేందుకు జీహెచ్‌ఎంసీ పాలకమండలి ఇప్పటికే ఆమోదం తెలపడం ప్రస్తావనీయము. పదవీకాలం ముగిసిన పాలక మండళ్లు గతంలో తీసుకున్న తీర్మానాలు చెల్లుబాటు కావన్న సందేహాన్ని గవర్నర్ వ్యక్తం చేసినట్లు సమాచారం. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పష్టతనిచ్చిన తర్వాత గవర్నర్ ఆర్డినెన్స్‌పై సంతకం చేశారు. దీనిని ఆధారంగా చేసుకుని ప్రభుత్వం త్వరలోనే గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయనుంది.

# హైదరాబాద్‌లో అజయ్‌దేవ్‌గణ్ ఫిల్మ్‌సిటీ

భారీ పెట్టుబడులకు ముందుకు వస్తోంది. 'వంతారా ప్రాజెక్టు' కింద జంతు రక్షణ, పునరావాస కేంద్రం, వైల్డ్‌లైఫ్ కన్జర్వేటరీ, నైట్ సఫారీ ఏర్పాటుకు రిలయన్స్ ఆసక్తి చూపుతోంది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త రూపురేఖలు ఇస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఈ సదస్సులోనే 'ఫుడ్‌లింక్ ఎఫ్ అండ్ బీ హోల్డింగ్స్'సంస్థ రూ.3 వేల కోట్ల పెట్టుబడితో భారత్ ఫ్యూచర్ సిటీలో మూడు అత్యాధునిక హోటళ్ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందం కుదు ర్చుకోనుంది. ఈ మూడు కీలక ఒప్పందాలపై గ్లోబల్ సమ్మిట్‌లోనే అధికారికంగా సంతకాలు చేయనున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ పెట్టుబడులతో తెలంగాణ వినోదం, పర్యాటక రంగాల్లో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలు ఏర్పడతాయంటున్నారు.



## ఏడు సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన అద్భుత విజయం.

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఏబీవీపీ నేతృత్వంలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ( హెచ్ సి యు ) స్టూడెంట్స్ యూనియన్‌కు 28 నుండి 30 నవంబర్ వరకు 71వ ఏబీవీపీ జాతీయ మహాసభ, దేహరాదున్ లో ఘన సన్మానం జరిగింది. 7 సంవత్సరాల తర్వాత ఏబీవీపీ సాధించిన ఈ అద్భుత ఎన్నికల విజయాన్ని సభ చర్చించి, గొప్ప విజయం అని కొనియాడింది. స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడు సివా పాలేపు మరియు ఇతర యూనియన్ సభ్యులకు నిర్వహించిన ఈ సన్మానం ఏబీవీపీ - హెచ్ సి యు కార్యకర్తలందరికీ అపారమైన ఆనందాన్ని ఇచ్చింది. ఈ సన్మానం ఏబీవీపీ జాతీయ అధ్యక్షుడు డా. రఘురాజ్ కిషోర్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి డా.వీరేంద్ర సోలాంకి చేత నిర్వహించబడింది.



## దశమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 1

ఆదివారం భానువాసరే మార్గశిర మాసం శుక్ల పక్షం దశమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. సూర్య భగవానుని విశిష్టత : ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. దశమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. అనంతరం అమ్మత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి, బోనగిరి సురేష్ -రాధ, వేద శరణ్య, జీడిగే వేణుమాధవ్ -వినీత, వాసం హరిత, గాలిపల్లి పరమేష్ -వనిత, సిద్దార్థ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు అల్లీపూర్ విద్యార్థినులు ఎంపిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 1డిసెంబర్ 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లాలోని హాలియా లో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన తోపరపు అనూష, ఎం. డి. సనా ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పోరండ్ల కిరణ్, పి. డి. క్రిష్ణ ప్రసాద్ తెలిపారు. ఇటీవల జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినిలను ఉపాద్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



## నిరుపేదలకు వరం సీఎంఆర్ఎఫ్

మందమర్రి డిసెంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరమని అర్హులైన నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ కోరారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం లబ్ధిద్దారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కొరకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడుతుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకానికి దరఖాస్తు చేసుకునే పట్టణ ప్రజలు నేరుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమ, మంగళ, బుధ వారాల్లో తమ దరఖాస్తులను అందచేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోతుకు సుదర్శన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాయ తిరుపతి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, నాయకులు రాయబారపు కిరణ్, బొలిశెట్టి వేణు, సాగర్, సాయి, శివ, మహేష్, లు పాల్గొన్నారు

## 41 రోజులపాటు మండల దీక్షలు పూర్తి చేసుకొని శ్రీశైల క్షేత్రానికి తరలి వెళ్లిన శివ స్వాములు

**శివ నామస్మరణతో మార్మోగిన సాహెబ్ నగర్ దేవాలయ పరిసర కాలనీలు**

**శివ తత్వాన్ని విశ్వవ్యాప్తం చేస్తాం**

**రాష్ట్ర శివ స్వాముల అధ్యక్షులు ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్**



ఎల్బీనగర్, 1 డిసెంబంశివమాల ధారణ చేసిన స్వాములు మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకుని సోమవారం ఉదయం ఇరుముడులు కట్టుకొని ఆ శివయ్య దర్శనార్థం శ్రీశైలం పుణ్యక్షేత్రానికి తరలివెళ్లారు. శ్రీ మల్లికార్జున భక్త సమాజం రాష్ట్ర అధ్యక్షులు, సాహెబ్ నగర్ శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అక్టోబర్ 22వ తేదీన పెద్ద ఎత్తున శివ స్వాములకు మాలధారణ చేయించారు. మండల కాలం పాటు దీక్షలు చేసిన స్వాములకు సోమవారం వనస్థలిపురం సాహెబ్ నగర్ లోని శ్రీ ఉమా రామలింగేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడులు కట్టుకొని ఆర్టీసీ ప్రత్యేక బస్సులో ఆ శివయ్య దర్శనార్థం శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు తరలివెళ్లారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు ఓం నమ: శివాయ నామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ గురుస్వామి మాట్లాడుతూ శివ మాలధారణ చేసే స్వాములకు నూతన వస్త్రాల పంపిణీ, మాలాధారణ కిట్టు అందజేయడం జరిగిందని తెలిపారు. మండల కాలం పాటు శివ స్వాములు, అయ్యప్ప స్వాములు, హనుమాన్ స్వాములు, భవాని స్వాములు, వందలాది మందికి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. మండల కాలం పాటు దీక్షలు పూర్తి చేసుకున్న స్వాములకు ఇరుముడులు కట్టించి ఆర్టీసీ ప్రత్యేక బస్సులో స్వాములను శ్రీశైల క్షేత్రానికి తీసుకెళ్తున్నామని ఆయన పేర్కొన్నారు. శివ నామాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి శ్రీ మల్లికార్జున భక్త సమాజం ఎనలేని కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఏడు శివ మాలధారణ చేసే స్వాములకు ఉచితంగా నూతన వస్త్రాలు, మాలలు అందజేసి నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. శ్రీశైల క్షేత్రానికి తరలివెళ్ళిన వారిలో శివస్వాములు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో కాప్రా డిసి జగన్ విఫలం

**చేజారునున్న 10 కోట్ల రూపాయల విలువ చేస్తే స్థలం**

**కాలనీవాసులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని డిసి**

**కోర్టు కేసులు పట్టించుకోని న్యాయవాది, అధికారులు**



కాప్రా,వార్త మిర్రర్,డిసెంబరు:01 నాగార్జున నగర్ కాలనీ హుడా లేఔట్‌లోని ప్రధాన రోడ్డును అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవకపోవడంతో కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ మేరకు నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ తరపున జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కమిషనర్, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా స్పందన లభించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో కాప్రా డిప్యూటీ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం హైకోర్టు రిట్ పిటీషన్ జడ్జిమెంట్ ఆధారంగా సదరు రోడ్డులో అక్రమంగా నిర్మించిన భవనాన్ని జిహెచ్ఎంసి ఇప్పటికే 2014లో కూల్చివేసి రోడ్డును ప్రజల వినియోగానికి అందుబాటులోకి తెచ్చింది.అయితే ఆ భవనం యజమాని 2016లో ఓఎస్ 204/2016 నెంబరుతో కోర్టులో కేసు వేయగా,కొట్టివేయబడింది.అనంతరం మరలా 2018లో ఓ ఎస్ 408/2018 నెంబరుతో సీనియర్ సివిల్ కోర్టులో కేసు వేసినట్లు కమిటీ వివరించారు.ఈ కేసులో ఉద్దేశపూర్వకంగా కాలనీ కమిటీని పక్షంగా చేర్చకపోవడం, కీలకమైన వివరాలను దాచిపెట్టడం తీవ్ర ఆక్షేపణకు గురవుతున్నాయి.ముఖ్యంగా జిహెచ్ఎంసి తరపున ఇప్పటి వరకు కౌంటర్ దాఖలు చేయకపోవడం,ప్రభుత్వ న్యాయవాది ఎక్స్ పార్టీ అయ్యారు.ఈ విషయం కాలనీ ప్రజలను ఆందోళనకు గురిచేస్తుందని కమిటీ సభ్యులు వ్యాఖ్యానించారు .జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు,సంబంధిత ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో కబ్జాదారులతో కుమ్మక్కై రోడ్డును వారికి అప్పగించే ప్రయత్నం జరుగుతోందన్న అనుమానం కలుగుతోందని ఆరోపించారు.ఈ విషయంపై ఇప్పటికే మార్చి లో ఏర్పడిన కాలనీ కమిటీ ఆధ్వర్యంలో జులై 4వ తేదీ, సెప్టెంబర్ 22వ తేదీ లలో దరఖాస్తులు సమర్పించినప్పటికీ స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. డిసెంబర్ 3న తీర్పు ఇవ్వనున్న నేపథ్యంలో వెంటనే జిహెచ్ఎంసి లాయర్‌తో మాట్లాడి సెట్ ఎ సైడ్ పిటిషన్ వేయాలని,తగిన ఆధారాలు, పత్రాలు సమర్పించి కేసును వాదించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.రోడ్డును రక్షించడం ప్రభుత్వ బాధ్యత,ప్రజల న్యాయ పోరాటానికి జిహెచ్ఎంసి తోడుగా నిలవాలి అని నాగార్జున నగర్ కాలనీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు యావపురం రవి,మొగిలి కరుణాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు.నాగార్జున నగర్ కాలనీ కోశాధికారి బొల్లంపల్లి శ్రీకాంత్ రెడ్డి,కమిటీ సభ్యులు సయ్యద్ సాదిక్,మహేందర్ గౌడ్, గోపాల్ యాదవ్,శ్రీశైలం,జహంగీర్ పాషా,కొండల్ రెడ్డి,సలహాదారులు లక్ష్మి కాంతయ్య, రామబ్రహ్మం,రమేష్ యాదవ్,కాలనీ వాసులు తిరుపతి యాదవ్,హన్మంత రెడ్డి,సాయి కుమార్ గౌడ్,వెంకన్న,మధుసూదన్ రెడ్డి,దీప్ కుమార్ రెడ్డి,రాములు తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాలతో దద్దరిల్లిన కాప్రా సర్కిల్ కార్యాలయం లిడిసి తీరుపై ఆందోళనకు దిగిన ప్రజలు

**మొనార్కుగా వ్యవహరిస్తున్న సర్కిల్ డిసి**

**అక్రమ సంపాదనకే డిసి అధిక ప్రాధాన్యత**

**వివరణ కోరితే మీడియాపై డిసి చిందులు**



షాడో డీసీగా ఈఈ నాగేందర్ నాయక్ కాప్రా,వార్త మిర్రర్,డిసెంబర్ 01:కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ వ్యవహార శైలిపై విసుకు చెందిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,ప్రజలు,మీడియా ప్రతినిధులు ఆందోళనకు దిగారు.స్థానికుల ఆందోళనతో సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయం దద్దరిల్లింది.అభివృద్ధిపై చిత్తశుద్ధిలేని డిసి జగన్ నాయక్ అక్రమ సంపాదనకు ప్రాధాన్యతనిస్తూ భ్రష్టు పట్టిస్తున్నారని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,స్థానికులు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.సమస్యలపై వివరిస్తే చిందులు వేయడం,తాను చెప్పిందే వినాలంటూ మోనార్క్ గా వ్యవహరించడం డిసి జగన్ నాయక్ కు పరిపాటే అయిందని,డిసికి వత్తా పలుకుతూ షాడో డిసి గా ఈఈ నాగేందర్ నాయక్ వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సాయి నగర్ కాలనీలో వైన్ షాప్ విషయమై స్థానికులు డీసిని కలవడానికి వచ్చి ఆందోళనకు దిగారు.సుమారు 10 కోట్ల రూపాయల విలువచేసే నాగార్జున నగర్ కాలనీ ప్రధాన రహదారి రహదారిపై ఉన్న పార్కు స్థలాన్ని పరిరక్షించాలని జూలై,సెప్టెంబర్ మాసాలలో డిసి జగన్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని,ప్రభుత్వ తరపు న్యాయవాది సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల విలువైన భూమి చేజారిపోయే పరిస్థితి ఎదుర్కొందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయమై సోమవారం డీసిని కాలనీవాసులు ప్రశ్నిస్తే తలా తోక లేని సమాధానమిస్తూ న్యూస్ కవర్ చేస్తున్న మీడియా పై చిందులేశారు.డిసి జగన్ తీరును నిరసిస్తూ నాగార్జున నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు,స్థానికులు,మీడియా ప్రతినిధులు సర్కిల్ కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన దిగారు.ఈ డిసి మాకొద్దు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## యాదగిరిగుట్ట గిరి ప్రదక్షిణలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కొండలచెట్టు అయ్యప్ప స్వాములు గిరిప్రదక్షిణ చేశారు. సోమవారం స్వామివారి దేవస్థానం యాదగిరిగుట్ట అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, అయ్యప్ప స్వామి, లక్ష్మి నరసింహ స్వామి నామస్మరణం చేస్తూ, భజనలు, భక్తి గీతాలాపనలు చేస్తూ స్వాములు గిరిప్రదక్షిణ చేశారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు

## రామగుండంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు

**-పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ -**




మందమర్రి, డిసెంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగుండం ప్రాంతంలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు కోసం గత రెండు సంవత్స రాలుగా తీవ్రంగా కృషి చేస్తున్నట్లు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు. ఎయిర్ పోర్ట్ ఏర్పాటులో కీలకమైన మరో ముందడుగు వేసినట్లు ఆయన తెలిపారు. ఎయిర్ పోర్ట్ కోసం అనేకసార్లు సివిల్ ఏవియేషన్ మంత్రి రామ్మోహన్ నాయుడు ని ప్రత్యక్షంగా కలిసి మాట్లాడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు .మొదట ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా పరిశీలించిన సైట్‌లో కొండలు ఉండటం, అడ్డంకులు ఉండటంతో లొకేషన్‌ను రిజెక్ట్ చేశారని, వారిపై ఒత్తిడి చేసి, ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని కొత్త లొకేషన్‌పై నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూ. 50 లక్షలు ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ కోసం సెంటర్‌కు చెల్లించా మన్నారు. స్టడీ వేగవంతం చేయడానికి సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీలో మంత్రి రామ్మోహన్ నాయుడును మరోసారి కలిసి చర్చలు జరుపగా డిసెంబర్ 3, 4 తేదీలలో ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా టీమ్ రామగుండం ప్రాంతాన్ని సందర్శించి, కొత్త ల్యాండ్ సర్వే చేస్తుందని, ప్రీ-ఫీజిబిలిటీ స్టడీ పూర్తయ్యాక భూసేకరణ, తుది నిర్ణయాలకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎయిర్పోర్ట్ స్థాపన తో రామగుండం, సింగరేణి ప్రాంతాలతో పాటు పెద్దపల్లి, మంచిర్యాల్, ఆదిలాబాద్, జిల్లాలు, పరిసర ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని తెలిపారు. రామగుండంలో ఎయిర్‌పోర్ట్ సాధించే వరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## నిజమైన నాయకుడని అనిపించుకోవాలంటే ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకి గురించేయ్యొద్దు

**డాక్టర్ దువ్వ నవీన్, ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి**



సంస్థాన్ నారాయణపూర్ డిసెంబర్ 01( వార్త మిర్రర్): నారాయణపురంఓటర్లను ప్రలోభాలతో మోసం చేసి రాజకీయంగా ఎదగాలని అనుకునే వాళ్ళు గెలిచిన తర్వాత ప్రజా జీవితంలో నాయకులుగా తిరగడం హాస్యాస్పదం అని ఆప్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దువ్వ నవీన్ పత్రిక సమావేశంలో తెలియజేశారు.అదే విధంగా ఓటర్లు కూడా రాజకీయంగా ఎదగమే లక్ష్యంగా వారు చేసే కుట్రలకు లొంగకుండా,గెలవడానికి పంచే డబ్బులకి, మద్యం తీసుకొని మరీ,తదుపరి రాజకీయ నాయకులు చేసే మోసానికి సరైన నాయకుడుని ఎన్నుకొనే విధంగా ముందే ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరాస్వామి, శివ, శ్రవణ్, ఆప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణంలో ఘనంగా గీతా జయతి ఉత్సవాలు

ఎల్బీనగర్, 1 డిసెంబర్ రంగారెడ్డి జిల్లా కోర్టు ఆవరణంలో గీతా జయతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉత్సవాలలో న్యాయవాదులతో పాటు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో న్యాయవాదులు బాలకృష్ణా, శ్రీకాంత్ వనం, శ్రీకాంత్ రెడ్డి, రంగా ప్రవీణ కుమార్, అరవింద్ రెడ్డి, సిద్దార్థ, జగన్, మంజునాథ, మహిళ న్యాయవాదులు, సమ్యక్త కార్యధర్శి మరియు వారి కార్యవర్గం, మొదలగువారు పాల్గోన్నారు.



# శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలి

మందమర్రి డిసెంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని యాపల్ కేకే ఓసి సమీపంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు సోమవారం మండల తహసీల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ స్మశాన వాటిక స్థలం కోసం గత సంవత్సర కాలంగా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ స్థలం కేటాయించకపోవడం సరైనది కాదన్నారు. కేకే ఓసి సమీపంలో స్మశాన వాటిక స్థలం కోసం పట్టణ ప్రజలతో సంతకాల సేకరణ చేపట్టి జిల్లా కలెక్టర్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి లకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ స్మశాన వాటికకు స్థలం కేటాయించక పోవడం బాధాకరమన్నారుస్మశాన వాటిక లేక పోవడంతో చనిపోయిన వారి అంత్యక్రియ ల సందర్భంలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని స్మశాన వాటికకు త్వరితగతిన స్థలం కేటాయిం చాలని వారు కోరారు. స్మశాన వాటిక ఏర్పాటులో అలసత్వము జరిగితే తమ తదుపరి కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్మశాన వాటిక సాధన కమిటీ సభ్యులు రాచర్ల రవి, బోరిగం వెంకటేష్, బొద్దున ఓం ప్రకాష్, రవి కుమార్, బండి శంకర్ గౌడ్, ఎర్ర రాజు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




## గ్రామ పంచాయితీ నామినేషన్ల కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

### నామినేషన్ కేంద్రాలలో వద్ద పటిష్ట బందోబస్తు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 1

రెండవ విడత సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఆలూరు, సారంగాపూర్ మండలంలోని లచక్కపేట గ్రామంలోని సర్పంచి ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ నామినేషన్ల ప్రక్రియను అక్కడ అధికారులతో అడిగి తెలుసుకుని నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఉన్న పోలీసు సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం 100 మీటర్ల పరిధి నిబంధనలను అమలు చేయాలని నామినేషన్ కేంద్రాల్లోకి అనుమతి లేకుండా వ్యక్తు లను పంపవద్దని అన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్) ను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు. ఎస్పి వెంట డీఎస్పీ రఘు చందర్, రూరల్ సీ.ఐ సుధాకర్, ఎస్.ఐ లు సుదీర్ రావు ,గీత సిబ్బంది, తదితరులున్నారు.

### నూతన సంవత్సరం వేడుకల ముందస్తు అనుమతులు తప్పనిసరి....

సీ. పీ. అవినాష్ మహంతి...శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలో రానున్న నూతన సంవత్సరం వేడుకలను %-%2026ను పురస్కరించుకొని, డిసెంబర్ 31న వివిధ ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థలు కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉన్నందున ఈ ఈవెంట్లకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు.ఈవెంట్లు నిర్వహించదలచిన నిర్వాహకులు 21.12.2025 లోపు తప్పనిసరిగా cybpms.telangana.gov.in వెబ్ పోర్టల్ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి.టికెట్‌తో జరిగే న్యూ ఇయర్ ఈవెంట్లకు కమర్షియల్ / టికెటెడ్ ఈవెంట్స్ ఫారం, టికెట్ లేని ఈవెంట్లకు నాన్ కమర్షియల్ / నాన్ టికెటెడ్ ఈవెంట్స్ ఫారంను ఎంపిక చేసుకోవాలి.ఫిజికల్/ నేరుగా సమర్పించిన దరఖాస్తులు, అలాగే 21.12.2025 తర్వాత సమర్పించిన దరఖాస్తులు పరిగణలోకి తీసుకోరావని తెలియజేశారు...

# అప్పు చేసేది ఎదిగేందుకే..

### రుణాలను తెలివిగా వాడుకుంటున్న భారతీయ యువత: ఓ తాజా సర్వే

ముంబై : తమ రుణ పరపతిని భారతీయ యువత బాధ్యతాయుతంగా వాడుకుంటున్నట్టు ఓ తాజా సర్వేలో తేలింది. నైపుణ్యాభివృద్ధి, కెరియర్ ఉన్నతి, ఆంత్రప్రెన్యూర్ లక్ష్యాల సాధన వంటి వాటికి నేటి తరం.. రుణాలను పెట్టుబడిగా వినియోగించుకుంటున్నట్టు డిజిటల్ లెండింగ్ వేదిక 'ఎంపాకెట్' తెలియజేసింది. సర్వేలో పాల్గొన్నవారిలో 63 శాతం మంది తమ ఆర్థిక శ్రేయస్సుకు రుణాలు కలిసొచ్చాయని చెప్పారు.దాదాపు 40 శాతం మంది ప్రొఫెషనల్‌గా ఎదిగేందుకు, జీవనశైలి మెరుగుపడేందుకు, ఉన్నత విద్యను అభ్యసించడానికి రుణాలు దోహదం చేశాయన్నారు. ఇక ఆరోగ్య సంరక్షణకు, అత్యవసరాలకూ రుణాలపై ఆధారపడాల్సి వస్తున్నదని మరికొందరు పేర్కొన్నారు. మొత్తంగా స్వయం సమృద్ధికి, దీర్ఘకాలిక వృద్ధికి రుణ పరపతిని వాడారని సర్వే తేల్చింది. ఈ సర్వేలో 3 వేలమందికిపైగా యువత పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఎదుగుదలకు రుణాలను సాధనంగా మార్చుకుంటున్న యువత అభినందనీయులని ఎంపాకెట్ వ్యవస్థాపక సీఈవో గౌరవ్ జలాన్ ప్రశంసించారు.

# అరబిందో ఫార్మా లాభం 848 కోట్లు

హైదరాబాద్ : ప్రముఖ ఫార్మా దిగ్గజాల్లో ఒకటైన అరబిందో ఫార్మా ప్రోత్సాహకర ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.848 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అమెరికా, యూరప్ మార్కెట్లో అమ్మకాలు భారీగా పుంజుకోవడం వల్లనే నికర లాభంలో 4 శాతం వృద్ధి సాధ్యమైందని కంపెనీ వైస్-చైర్మన్, ఎండీ కే నిత్యానంద రెడ్డి తెలిపారు. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.7,796 కోట్ల నుంచి రూ.8,286 కోట్లకు చేరుకున్నట్టు వెల్లడించారు. అమెరికా మార్కెట్లో కంపెనీ విక్రయాలు 3 శాతం ఎగబాకి రూ.3,638 కోట్లకు చేరుకోగా, యూరప్‌లో అమ్మకాలు 18 శాతం ఎగబాకి రూ.2,480 కోట్లుగా నమోదయ్యాయి. అలాగే భారత్‌లో నిలకడైన వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, రెండో త్రైమాసికంలో రూ.882 కోట్ల అమ్మకాలు జరిపినట్టు చెప్పారు.

# మౌలిక సదుపాయాల అభివృద్ధి - సంక్షేమం మన ప్రభుత్వ లక్ష్యం..

### కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్......

### డ్రైనేజీ పైప్ లైన్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్.....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ లోగల సురభి కాలనీలోని పలు సమస్యలపై సంబంధిత అధికారులు, స్థానికవాసులతో కలిసి పాదయాత్ర చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .కార్పొరేటర్ మాట్లాడుతూ... చాలా కాలంగా సురభి కాలనీలో ఎదురవుతున్న మురుగునీటి సమస్యను రెండు వారాల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. స్థానికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పారిశుధ్యం పనులలో భాగంగా చెత్త సేకరణపై ఆరా తీశారు. తడి పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని అన్నారు. త్రాగునీటి క్లోరినేషన్, దోమల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండ, విద్యుత్ వైర్లు ఇండ్లపై వేలాడకుండా వైర్లను సక్రమంగా సరైన పద్ధతిలో సమాకూర్చాలని ఎలక్ట్రికల్ సిబ్బందికి సూచించారు.డివిజన్‌లో దశలవారిగా మురుగు నీటి లీకేజీ సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. అనంతరం స్థానిక ప్రజలను ఆత్మీయంగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే అరేఖపూడి గాంధీ గారి సూచనలు, సలహాలతో ఈ డివిజన్ ను పూర్తిస్థాయిలో అభివృద్ధిలోకి తీసుకువస్తామని అన్నారు. అదే విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందించడంలో పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, డాక్టర్ ఏ ఎమ్ ఎచ్ ఓ శ్రీకాంత్ రెడ్డి, వాటర్ వర్క్స్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంసీ శ్రీనివాస్, టాక్స్ ఇన్స్పెక్టర్ దీపక్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, సురభి కాలనీవాసుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ ఆర్ వెంకట్ రెడ్డి, వార్డ్ మెంబర్ శ్రీకళ, సందయ్య నగర్ కాలనీ అధ్యక్షులు బస్వరాజ్, సెక్రటరీ సి.వి భాను, వైస్ ప్రెసిడెంట్ ఎస్ ఏ జయకృష్ణ, జాయింట్ సెక్రెటరీ జితేందర్ రెడ్డి, సలహాదారులు ఎస్. ఏ.చంద్రశేఖర్, ఆర్ కోదండరావ్, ఆర్ శ్రీనివాస్, యూత్ ప్రెసిడెంట్ పూజిత్ సాయి, వీ.స్వరూప్, ఎలక్ట్రికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, వాటర్ వర్క్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో 68% బొగ్గు ఉత్పత్తి

### -ఏరియా జిఎం రాధాకృష్ణ -



మందమర్రి డిసెంబర్ 1: వార్త మిర్రర్ ప్రతినిధి

ఏరియాలో నవంబర్ మాసానికి గాను నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 68% బొగ్గు ఉత్పత్తి సాధ్యమైందని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సోమవారం జిఎం కార్యాలయంలోని తన ఛాంబర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. కేకే 5 గనిలో 20 వేల టన్నులకు గాను 18690 టన్నులు 93%, కాసిపేట గనిలో 20500 టన్నులకు గాను 12936 టన్నులు 63%, కాసిపేట 2 గనిలో 17 వేల టన్నులకు గాను 13212 టన్నులు 78%, శాంతిఖని లో 10వేల టన్నుల గాను 1429 టన్నులు 14%, కేకే ఓసీపి లో 1.9 లక్షల టన్నులకు గాను 1.2 లక్షల టన్నులు 68% బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. భూగర్భగనుల్లో కార్మికుల గైర్హాజర్ మూలంగా ఆశించిన బొగ్గు ఉత్పత్తి సాధించడం లేదని, రానున్న రోజుల్లో బొగ్గు ఉత్పత్తి మెరుగు పరిచేందుకు కృషి చేస్తున్నామన్నారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం అధికారులు, సూపర్వైజర్లు సమిష్టిగా కృషిచేయాలన్నారు. గత నెలలో కేకే ఓసీపి లో పిఓబి ప్లాంట్ ప్రారంభించడం జరిగిందని, ఈప్లాంట్ వలన కాసిపేట%-%01 గనికి ఎటువంటి ఆటంకం లేకుండా సాండ్ స్టోయింగ్ మెటీరియల్ అంద జేయడం జరుగుతుందన్నారు. సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ కి సంబంధించి, సీఎంపిఎఫ్ లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మాజీ ఉద్యోగులకు సీఎంపీఎఫ్ అధికారులచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఉద్యోగి పనిగంటలను సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్ 2 కి సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణ ఈ నెల 3న రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ ఫేస్ %-%01 లో నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి సంస్థ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఓటు. జిఎం జివిల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ ఎం బాలాజీ భగవతి జ, డీజీఎం పర్సనల్ అశోక్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్,సీనియర్ పిఓ శంకర్ లు పాల్గొన్నారు.

# హైదరాబాద్, బెంగళూర్లదే హవా

ముంబై : గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) అడ్డాగా హైదరాబాద్, బెంగళూర్ల హవా కొనసాగుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రతీ 10 జీసీసీల్లో 7 సెంటర్ల నాయకత్వం ఈ రెండు నగరాల ఆధారంగానే పనిచేస్తున్నది మరి. ఈ మేరకు బుధవారం క్వెస్ కార్ప్స్ 'ఇండియాస్ జీసీసీ-ఐటీ టాలెంట్ ట్రెండ్స్ 2025: న్యూ ఎంట్రెంట్స్ షేపింగ్ ఇండియాస్ క్యాపబిలిటీ ఎవల్యూషన్' పేరిట విడుదలైన నివేదిక తెలియజేసింది. నాయకత్వం దృష్టి ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరు వ్యాప్తంగానే ఉంటున్నదని స్పష్టం చేసింది. సంస్థాగతంగా కొత్త ఉద్యోగులు, సేవలు, సైపెల్ల కోసం గత ఏడాదితో పోల్చితే 42 శాతం ఎక్కువగా అభ్యర్థనలు ఈసారి హైదరాబాద్ నుంచి పెరిగినట్టు ఈ నివేదిక తెలిపింది. 6-8 శాతం పోటీతత్వ ప్రీమియం ఇక్కడ ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. నిజానికి దేశవ్యాప్తంగా జీసీసీలను ఆకట్టుకుంటున్న నగరాల్లో హైదరాబాద్‌తోపాటు బెంగళూరు ముందు వరుసలో ఉంటున్నాయని ఎప్పట్నుంచే అనేక సర్వేలు చెప్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజా సర్వే అందుకు మరోసారి అద్దం పట్టింది. ఇదిలావుంటే బెంగళూరు ప్రతిభావంతులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్ సగటును మించి ఇక్కడి వ్యయ సూచీ 8-10 శాతం పలుకుతున్నది. చెన్నై కూడా ఫైనాన్స్, రిస్క్, కంట్రోల్-ఓరియెంటెడ్ వర్క్ కోసం జీసీసీలకు ఓ చక్కని ఎంపికగా ఎదుగుతుండటం గమనార్హం. ఈ కోణంలో దాదాపు 94 శాతం రిటెన్షన్ లెవల్స్‌ను చెన్నై సొంతం చేసుకున్నది. దేశంలోని ప్రథమ శ్రేణి నగరాల్లో ఇదే అత్యధికం. అనలిటిక్స్, క్వాలిటీ అస్యూరెన్స్‌ల్లో పుణె బలపడుతుండగా.. ద్వితీయ శ్రేణి నగరాల్లో కొచ్చి, కోయంబత్తూర్, అహ్మదాబాద్, ఇండోర్ ముందు వరుసలో ఉన్నాయి. ఇదిలావుంటే 'ఇండియా న్యూ జీసీసీ టాలెంట్ ట్రెండ్స్ 2025: ఫ్రం కెపాసిటీ టు క్యాపబిలిటీ' ఆధారంగా మరో రిసెర్చ్ రిపోర్టును కూడా క్వెస్ కార్ప్స్ విడుదల చేసింది. ఇందులో టెక్నాలజీ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం కొరత కనిపిస్తున్నట్టు తేలింది.




### ఎన్‌సీఎల్‌ఏటీలో వాట్సప్‌కి పాక్షిక ఊరట

న్యూఢిల్లీ: నేషనల్ కంపెనీ లా అపీలేట్ ట్రిబ్యునల్‌లో మెసేజింగ్ యాప్ వాట్సాప్‌నకు పాక్షిక ఊరట లభించింది. అడ్వర్టైజింగ్ అవసరాల కోసం మాతృ సంస్థ మెటా ప్లాట్‌ఫాంనకు అయిదేళ్ల పాటు డేటా పంచు కోరాదంటూ సీసీఐ ఇచ్చిన ఆదేశాలను ఎన్‌సీఎల్‌ఏటీ పక్కన పెట్టింది. అయితే, కంపెనీపై విధించిన రూ. 213 కోట్ల పెనాల్టీని సమర్థించింది. వైదొలిగేందుకు సరైన ఆప్షన్ ఇవ్వకుండా వాట్సాప్‌ను వాడాలంటే విస్తృతమైన డేటాను చేసుకోవాల్సి ఉంటుందంటూ యూజర్లపై ఒత్తిడి తేవడం సరి కాదని ఎన్‌సీఎల్‌ఏటీ వివరించింది. ఎన్‌సీఎల్‌ఏటీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని వాట్సప్ మాతృ సంస్థ మెటా తెలిపింది. వాట్సాప్ 2021 ప్రైవసీ పాలసీ అప్‌డేట్ వల్ల ప్రజల వ్యక్తిగత మెసేజీల గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లదని పేర్కొంది.

### జనవరి 1 నుంచి ఆ పాన్ కార్డులు చెల్లవు..!




ఆధార్‌తో లింక్ చేసుకోని పాన్ కార్డులు వచ్చే జనవరి 1 నుంచి చెల్లుబాటు కావు. అంటే తమ ఆధార్‌తో పాన్ కార్డులు లింక్ చేసుకోనివారు ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్‌ను ఫైల్ చేయలేరు. ట్యాక్స్ రిఫండ్‌ను అందుకోలేరు. అలాగే ఇతర బ్యాంకింగ్, షేర్ మార్కెట్ ట్రేడింగ్, ఇతర ఆర్థిక కార్యకలాపాల్లోనూ ఇబ్బందులు తప్పవు. ఆధార్, పాన్ కార్డులు.. రెండూ దేశంలో అత్యంత ముఖ్యమైన ధ్రువ పత్రాలు. ఒకటి దేశ పౌరుడిగా విశిష్ట గుర్తింపును తెలియజేసేదైతే మరొకటి ఆర్థిక కార్యకలాపాలకు అత్యంత కీలకమైన డాక్యుమెంట్. పన్ను ఎగవేతలను అక్రమాలను అరికట్టడానికి ఆధార్, పాన్ కార్డులను లింక్ చేసుకోవాలని ప్రభుత్వం ఎప్పుడో నిబంధన తెచ్చింది. దీనికి గడువును మాత్రం ఎప్పటికప్పుడు పెంచుతూ వస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ) 2024 అక్టోబర్ 1వ తేదీకి ముందు జారీ చేసిన పాన్ కార్డులను 2025 డిసెంబర్ 31వ తేదీ లోపు తప్పనిసరిగా ఆధార్‌తో లింక్ చేసుకోవాలని గడువు విధించింది. ఆ లోపు లింకింగ్ పూర్తి కాకపోతే అలాంటి పాన్‌కార్డులు చెల్లుబాటు కావని సీబీడీటీ గతంలో వెల్లడించింది. ఇప్పుడా గడువు సమీపిస్తోంది. ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయనివారు వెంటనే అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.





# ఆర్‌బీఎల్ బ్యాంక్ ఓపెన్ ఆఫర్ @ రూ. 280

### పబ్లిక్ నుంచి 26 శాతం వాటా కొనుగోలు

### ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ రెడీ.. డిసెంబర్ 12 నుంచి షురూ

న్యూఢిల్లీ: సాధారణ వాటాదారుల(పబ్లిక్) నుంచి ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ 26 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు ప్రైవేట్ రంగ సంస్థ ఆర్‌బీఎల్ బ్యాంక్ తాజాగా పేర్కొంది. ఇందుకు ఓపెన్ ఆఫర్ డిసెంబర్ 12న ప్రారంభమై 26న ముగియనున్నట్లు వెల్లడించింది. క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ మార్గదర్శకాల ప్రకారం షేరుకి రూ. 280 ధరలో 26 శాతం వాటాకు సమానమైన 41,55,86,443 షేర్ల కొనుగోలుకి ఎమిరేట్స్ ఎన్‌బీడీ ఆఫర్ చేపట్టనున్నట్లు తెలియజేసింది. గత నెలలో ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో 60 శాతం వాటా సొంతం చేసుకునే ప్రణాళికల్లో ఉన్నట్లు యూఏఈ బ్యాంకింగ్ దిగ్గజం ఎమిరేట్స్ ఎన్‌బీడీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందుకు రూ. 26,853 కోట్లు వెచ్చించనుంది. విలువరీత్యా ఇది దేశీ ఫైనాన్షియల్ రంగంలో అతిపెద్ద డీల్‌కాగా.. అత్యంత భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిగానూ నిలవనుంది. ఇటీవల జపనీస్ దిగ్గజం ఎస్ఎంబీసీ మరో దేశీ ప్రైవేట్ రంగ సంస్థ యస్ బ్యాంక్‌లో 24.9 శాతం వాటా కొనుగోలు చేసిన నేపథ్యంలో ఎమిరేట్స్ డీల్‌కు ప్రాధాన్యత ఏర్పడింది. యస్ బ్యాంక్ వాటాకు ఎస్ఎంబీసీ రూ. 16,333 కోట్లు ఇన్వెస్ట్ చేసిన విషయం విదితమే.




# పట్టాలకెక్కనున్న జై హనుమాన్

తేజా సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన 'హనుమాన్' కి సీక్వెల్‌గా 'జై హనుమాన్' చిత్రాన్ని ప్రకటించారు దర్శకుడు ప్రశాంత్. ఇందులో ప్రధాన పాత్రలో కన్నడ స్టార్ నటుడు రిషబ్ శెట్టి పోషించనున్నారు. ఈ సినిమాను అనౌన్స్ చేసి చాలా కాలమే అయింది. దీనికి సంబంధించి రిషబ్ లుక్‌ను కూడా విడుదల చేశారు. కానీ ఇంకా కార్యరూపం దాల్చలేదు. అయితే రిషబ్ బిజీగా ఉండటం, డేట్స్ కుదరక ఈ సినిమా ఇంకా సెట్స్ మీదకి వెళ్లలేదని టాక్. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పట్టాలెక్కేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. వచ్చే ఏడాది జనవరి నుంచి రిషబ్ వరుసగా ఐదారు నెలలు ప్రశాంత్ వర్మకి కాల్షీట్స్ ఇచ్చినట్లు చిత్ర బృందం నుంచి సమాచారం అందింది. ఈ చిత్రం కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది శుభవార్తే అవుతుంది.అయితే ఈ సినిమా డిలే అవ్వడానికి దర్శకుడు ప్రశాంత్ వర్మ, ÷-రెమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నిరంజన్ రెడ్డితో ఉన్న విభేదాలు, ఆర్థిక లావాదేవీలు కూడా ఓ కారణమని తెలుస్తుంది. అయితే దర్శకనిర్మాతలు ఇద్దరు ఆ రచ్చను ఫిల్మ్‌ఛాంబర్‌లో పెట్టారు. వారే ఇష్యూకి సొల్యూషన్ ఇస్తారని దర్శకుడు ఇటీవల ఓ లేఖ ద్వారా తెలిపారు.




# మహారాణి నయన అడుగు పెట్టింది

నందమూరి బాలకృష్ణ హీరోగా గోపీచంద్ మలినేని ఓ చిత్రం తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. 'ఎన్‌బీకే 111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో కథానాయికగా లేడీ సూపర్ స్టార్ నయనతారను ఎంపిక చేశారు. మంగళవారం నయన్ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు చెబుతూ ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ సినిమాలో నయనతార మహారాణి పాత్రలో కనిపించనున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియో పంచుకున్నారు త్వరలోనే ఈ చిత్రం నుంచి మరిన్ని అప్‌డేట్స్ వస్తాయని వెల్లడించింది. నవంబర్ 26న ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానున్నట్లు తెలిపింది.


# జక్కన్న వ్యాఖ్యలపై వానరసేన మండిపాటు

ఇటీవల హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'వారణాసి' సినిమా టైటిల్స్ గ్లింప్స్ వేడుకలో జక్కన్న చేసిన వ్యాఖ్యలు తమ మనోభావాలను దెబ్బతీశాయని రాష్ట్రీయ వానరసేన ఎస్ఎస్ రాజమౌళిపై సరూర్ నగర్ పోలీసుకు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని, రాజమౌళి పై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. భవిష్యత్తులో ఎవరూ హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రీయ వానరసేన సంఘం సభ్యులు పోలీసులను కోరారు. రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన కార్యక్రమంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రాజమౌళి బాధతో పాటు అసహనానికి గురయ్యారు. స్టేజి మీద ఆయన మాట్లాడుతూ.. 'నాకు దేవుడి మీద నమ్మకం లేదు.




# రాజశేఖర్ సరసన మరోమారు రమ్యకృష్ణ

యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ ఈమధ్య జోరు పెంచిన విషయం తెల్సిందే. హీరోగానే కాకుండా సపోర్టింగ్ రోల్స్ లో కూడా చేయడం మొదలుపెట్టారు. ఇప్పటికే ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాజశేఖర్ కు అదేమీ ఆశించిన ఫలితాన్ని అందించలేదు. ఇక ప్రస్తుతం బైకర్ సినిమాలో మంచి పాత్ర చేస్తున్నాడు. ఒకపక్క సపోర్టింగ్ రోల్స్ లో నటిస్తూనే ఇంకోపక్క హీరోగా కూడా రాబోతున్నాడు.తాజా సమాచారం ప్రకారం తమిళ్ లో సూపర్ హిట్ అయిన లబ్బరు పందు సినిమాను రీమేక్ చేస్తున్నట్లు తెలుస్తోంది. హరీష్ కళ్యాణ్, దినేష్, శ్వాసిక, సంజన కీలక పాత్రల్లో నటించిన ఈ సినిమా గతేడాది రిలీజ్ అయ్యి భారీ విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమా ఓటీటీలో తెలుగు వెర్షన్ లో కూడా రిలీజ్ అయ్యి ఇక్కడ కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఆ సినిమానే రాజశేఖర్ రీమేక్ చేస్తున్నాడు.ఇందులో దినేష్ పాత్రలో రాజశేఖర్ నటిస్తుండగా.. హరీష్ కళ్యాణ్ పాత్రలో విశ్వదేవ్ రాచకొండ నటిస్తున్నాడు. ఇక హీరోయిన్ గా రాజశేఖర్ కుమార్తె శివాని నటిస్తుంది. సినిమా మొత్తానికి హైలైట్ అంటే.. శ్వాసిక పాత్రనే అని చెప్పాలి. క్రికెట్ అంటే పిచ్చి ఉన్న భర్తను.. ఆ పిచ్చి మాన్పించి, అందరి మూడ్ను గౌరవంగా నిలబడాలని, ప్రేమించి పెళ్లి చేసుకొని బయటకు వచ్చాకా.. తన కుటుంబానికి అల్లుడును గొప్పగా చూపించాలని ఆరాటపడే పాత్రలో ఆమె ఎంతో అద్భుతంగా నటించింది. ఆ పాత్ర ఎవరు చేస్తారు అనే డైలమా నేటితో తీరిపోయింది. రాజశేఖర్ భార్యగా శివగామి రమ్యకృష్ణను అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఆ పాత్రకు ఆమె పర్ఫెక్ట్ అని చెప్పొచ్చు. అంతేకాకుండా రాజశేఖర్- రమ్యకృష్ణ జోడీకి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. అల్లరి ప్రియుడు లాంటి హిట్ తరువాత వీరిద్దరి కాంబోలో దీర్ఘ సుమంగళీ భవ, బలరామ కృష్ణులు సినిమాలు వచ్చాయి. 1998 తరువాత ఈ జంట మళ్లీ కలిసి కనిపించలేదు. దాదాపు 27 ఏళ్ళ తరువాత మరోసారి ఈ జంట ఈ రీమేక్ తో కలవనున్నారు. అప్పటి కెమిస్ట్రీ ఇప్పుడు కూడా వర్క్ అవుతూ అవుతుందని అంటున్నారు.




# త్వరలోనే ఉస్తాద్ భగత్ సింగ్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ కీలక ప్రకటన

గబ్బర్‌సింగ్ తర్వాత పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ , హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కొన్ని సన్నివేశాలు మినహా ఈ చిత్రం షూటింగ్ దాదాపుగా పూర్తయింది. మరో పక్క పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. పవన్ కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సాంగ్‌లో వింటేజ్ లుక్‌ను రివీల్ చేశారు. మళ్లీ ఇప్పటిదాకా సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ లేదు. అయితే సినిమా నుంచి ఫస్ట్ సాంగ్ త్వరలోనే రిలీజ్ చేస్తామంటూ ఇటీవల టీమ్ చిన్న హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే! తాజాగా దర్శకుడు హరీష్ శంకర్ అధికారికంగా వెల్లడించారు. అల్లరి నరేష్ హీరోగా నటించిన '12ఎ రైల్వే కాలనీ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు హరీష్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా అప్‌డేట్ గురించి అడగ్గా... 'చిన్న కరెక్షన్... ఉస్తాద్ గురించి చిన్న న్యూస్ ఉండదు. పెద్ద న్యూస్ ఉంటుంది. డిసెంబరులో ఫస్ట్ సాంగ్ వస్తుంది. త్వరలోనే డేట్ చెబుతాం. డిసెంబర్ 31కి మీకు జోష్ వస్తుందందని చెప్పగా ఫ్యాన్స్ ఫుల్ జోష్ ఫీలయ్యారు. పవన్‌కల్యాణ్ సరసన రాశీఖన్నా, శ్రీలీల నాయికలుగా నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇటీవల రాశీఖన్నా కూడా చిత్రీకరణ పూర్తి చేసుకుంది. అలాగే పవన్‌కు సంబంధించిన షూట్ మొత్తం పూర్తయింది.